సూర్య www.suryaa.com

# ప్రజ్ఞ

suryaapragna71@gmail.com

బుధవారం 15 మే 2024 పేజీలు 8




వీక్లీ రౌండప్ (8లో...)

General English (4లో...)



APPSC GROUP-II


# మెయిన్స్ యుద్ధంలో గెలవాలంటే...?




ఆర్థిక గణాంకశాస్త్రం (5లో...)



కరెంట్ అఫైర్స్ (3లో...)



తెలంగాణా జాగ్రఫీ (6లో...)




సైన్స్ & టెక్నాలజీ (7లో...)

# APPSC GROUP-II మెయిన్స్ యుద్ధంలో గెలవాలంటే...?

ఒక పెద్ద అవకాశం వచ్చింది. ఆ అవకాశాన్ని అందిపుచ్చుకోవటానికి లక్షలాదిగా పోటీ పడినారు. కానీ ఆ అరుదైన అవకాశం కొందరికే వచ్చింది. అది మన కష్టంవల్ల కావచ్చు లేదా కొంత అదృష్టం పనిచేసి ఉండొచ్చు. కనుకనే మనం ప్రిలిమ్స్ నుండి మెయిన్స్‌కి ఎంపిక కాగలిగాం. అంటే మనలో ప్రతిభ ఉందనీ, మనం బాగా చదివామని, ఇంకా ప్రిపరేషన్‌ని గట్టిగా, ప్రణాళికాబద్ధంగా చేసినట్టయితే మెయిన్స్‌ని కూడా క్లియర్ చేయగలమనే కాన్ఫిడెన్స్‌ను మీరు సంపాదించుకోగలిగారు. మీ చుట్టూ ఉన్నవారు మీరు మెయిన్స్‌కి ఎంపికయ్యారన్న వార్త చాలామందికి చేరవేసారు. దీనికి మీలో చాలా సంతోషం వేసింది. బయటపడకపోయినా ప్రిలిమ్స్ అయిందని లోలోపల అయినా మీరు సంతోషపడుతుంటారు.

**మనస్ఫూర్తిగా చదువుతున్నారా?**

సరే..! ప్రిలిమ్స్‌ని క్లియర్ చేసాం. మరి మెయిన్స్ రహదారిలో మనం ఎంతవరకు ప్రయాణించాము? ఎంత సబ్జెక్టుని పూర్తి చేయగలిగాము? రకరకాల ఆటంకాలను ఎలా అధిగమించుతున్నాము అనేది మీరు ఒక శాస్త్రవేత్తలాగా సూక్ష్మ పరిశీలన చేస్తున్నారా? సీరియస్‌గా ఉన్నారా? మనస్ఫూర్తిగా చదువుతున్నారా? కాలయాపన చేయడం లేదు కదా? జాగర్త. ఇలాంటి ప్రశ్నలను మీకు మీరే సంధించుకోవాలి. అల్లాడుతున్న సమాజాన్ని, కళ్ళనిండా నీళ్ళు నింపుకొని ఎవరో వస్తారు? ఏదో చేస్తారన్న జనాలకి సేవ చేసే అదృష్టాన్ని దేవుడు మీకు అధికారికంగా ఇవ్వబోతున్నారు. మీకు మీరు ఒక హిస్టరీని క్రియేట్ చేయడానికి రంగం సిద్ధమవుతోంది. అది గ్రూప్-2 జాబ్ సాధించగానే మొదలవుతుంది.

**గట్టిపోటీ ఐదువేల మందిలోనే ...**

నేను చాలాసార్లు చెప్పాను. గట్టిపోటీ ఐదువేల మందిలోనే ఉంటుంది. ఈ ఐదువేల మంది లక్ష్య సాధనకు అలుపెరగక శ్రమిస్తున్నారు. కాలాన్ని అస్సలు నిర్లక్ష్యం చేయటం లేదు. సృష్టి లేదా దేవుడు మనకిచ్చిన వరం కాలం. గతించిన కాలాన్ని కోట్లు పెట్టి వెనక్కు తేగలమా? అలాంటపుడు ప్రతిరోజు ఉచితంగా మనకు కాలం వస్తుందంటే ఎంత సంతోషపడాలి? ఎంతగా సద్వినియోగం చేసుకోవాలి? కాలాన్ని ఎంత జాగర్తగా వాడుకోవాలి? మీలో కొందరిలో ఉండొచ్చు.. 'ఆ కాలం ఉచితంగా వస్తుంది కదా!, ఏముందిలే! ' అని. అలా అనుకున్నపుడు నిన్న గతించిన కాలాన్ని తీసుకు రండి..!చూద్దాం!! కనుక కాలాన్ని నిరుపయోగం చేయకండి. మనం రాత్రి నిద్రపోయి, పొద్దున్నే లెగిచేసరికి ఒక ఫ్రెష్‌డే మనకొరకు ఎదురు చూస్తుంటుంది. ఆశ్చర్యం కదూ?! ఆ కాలం, సూర్యుడి ద్వారా మనకు ఏమి చెపుతుందో తెలుసా? "ప్లీజ్! ఈ రోజుని నిరుపయోగం చేయవద్దు. నీవు నీ జీవితంలో అద్భుతాలు చేయడానికి నేను మరో రోజు తెచ్చాను. నీవు ఎంత ఎదగాలనుకుంటావో అంత నేనిచ్చే 'రోజు' అనే రంగస్థలాన్ని ఉపయోగించుకో, అందనంత ఎత్తుకు ఎదుగు!' అని చెపుతున్నాడు సూరీడు.

**కాలం విలువ**

యూత్‌లో ఉన్నపుడు బహుశా మీకు కాలం విలువ తెలియకపోవచ్చు. ఒక కాన్సర్ పేషెంట్‌కి నీవు ఫలానా తేదీ లోపుగా చనిపోతావు అని ముందే తెలిసినపుడు అతనికున్న ఆ కొద్ది కాలాన్ని అతను ఎంతగా ఉపయోగించుకుంటాడు తెలుసా? ఆ కొద్దిరోజుల విలువ అతనికి బాగా తెలుసు. ఉదాహరణకు అక్కినేని నాగేశ్వరరావు గారికి ఓ సంవత్సరం ముందే కాన్సర్ అని తెలిసింది. ఆ



సంవత్సరంలో వారు తమ జీవితంలో ఎవరిని కలవలేక పోయారో వారందరినీ కలిసారు. వారితో గడిపారు. ప్రతి ఆదివారం తన స్నేహితులను బంధువులను ఇంటికి పిలిపించుకొని మరీ లంచ్ ఏర్పాటు చేసి వారితో గడపడానికి ఇష్టపడేవారు.

కాన్సర్ కబళించే చివరి రోజుల్లో కూడా ఆయన తన కుమారుడు నాగార్జున మరియు మనవళ్ళతో కలసి 'మనం' సినిమా చేసారు. అందులో తన మనుమడు అక్కినేని అఖిల్‌ని ప్రేక్షకులకి పరిచయం చేసి చనిపోయారు. మీరు గమనించారా? చలికాలంలో రోడ్డు ప్రక్కన పెద్దపెద్ద గుమ్మడికాయలు కనబడతాయి. తీరా దీని చెట్టు ఎక్కడుంది? అని మీరు పరిశీలిస్తే అది ఎండిపోయి చనిపోయి ఉంటుంది. కానీ రెండు పెద్ద గుమ్మడికాయలను జనాల కొరకు వదిలేసి అది వెళ్ళిపోతుంది. కాలం మహిమ అలాంటిది.

మరొక ఉదాహరణ చెపుతాను. సర్దార్ భగత్‌సింగ్ దేశం కొరకు లాహెూర్ జైలులో ఉన్నారు. అతనిపై రకరకాల కేసులు పెట్టి బ్రిటీష్‌వారు జైలులో బంధించారు. అంతేకాదు, 1931 మార్చి 23న ఉరిశిక్ష అని కూడా భగత్‌సింగ్‌కి చెప్పేసారు. అప్పుడు ఆయన మానసిక స్థితి ఎలా ఉండాలి? తను అసువులు బాయడానికి ఉన్నది కొద్ది నెలలే. మరి ఈ కొద్ది నెలల్లో ఏం చేయాలి? కాలం విలువ గుర్తించిన భగత్‌సింగ్ జైలులో పురుగులు లేని సరైన ఆహారం కొరకు ఆందోళన చేసారు. అంతేకాదు, తాను చదవాల్సిన పుస్తకాలను రాత్రి పగలు చదివారు. రాత్రులు నిద్రపోకుండా భారతదేశాన్ని బ్రిటీష్ చెరనుండి ఎలా వదిలించాలా అని ఆలోచించేవారు. గట్టిగా ఊపిరి తీసుకొని వదిలేవారు. సన్నగా దగ్గేవారు. ఎంతసేపటికినీ ఉన్న కొద్ది కాలాన్ని ఎలా ఉపయోగించుకోవాలో తెలుసుకొనేవారు. చనిపోయే ముందు మన దేశం గురించి భగత్‌సింగ్ ఆలోచించినంతగా ఎవరూ ఆలోచించి ఉండరు. పాపం భగత్‌సింగ్‌ది పసి హృదయం. 1907లో జన్మించిన తాను 1931కి బలవంతంగా బ్రిటీషర్స్ చేతిలో అదీ కూడా దేశం కొరకు చనిపోవాల్సి వచ్చింది. కేవలం 24 సంవత్సరాల పసిప్రాయం. ఉరితాడును ముద్దు పెట్టుకొని మళ్ళీ మరోజన్మ అంటూ ఉంటే భారతదేశంలోనే పుట్టి భారతదేశం కొరకు ఇలానే మళ్ళీ చనిపోవాలి అంటూ చెప్పి ఊపిరి వదిలేసారు భగత్‌సింగ్. తనకు దొరికిన కొద్ది కాలాన్ని అతను ఎంతో బాగా ఉపయోగించుకున్నారు కనుకనే అతని అచంచల దేశభక్తిని ఈ రోజుకి కూడా భారతావని గుర్తుంచుకున్నది. మళ్ళీ భగత్‌సింగ్ కనపడితే అతని కాళ్ళను కన్నీళ్ళతో కడగాలని, అతను వంద సంవత్సరాలు పరిపూర్ణ ఆయుష్షుతో బ్రతకాలని కోరుకుంటున్నది.

కనుక గ్రూప్-2 మెయిన్స్‌కి ప్రిపేరవుతున్న మీరు కాలం విలువ తెలుసుకోవాలి. ఏదో గాలివాటంలో గ్రూప్-2 మెయిన్స్‌కి సెలక్ట్ అయినాడు అని కాక, అలా అనేవాళ్ళ నోళ్ళు మూయించాలంటే మీ ముందున్న కాలాన్ని అసలు క్షణం కూడా నిరుపయోగం చేయవద్దు. మెయిన్స్‌కి ఎంపిక అయి కూడా చాలా మంది ఆ... ఏముందిలే?! అపుడు చూద్దాంలే! ఒక నెల చదివితే సరిపోతుందిలే! అనుకుంటూ చాలా చాలా నిర్లక్ష్యం చేస్తున్నారు. లక్షల మందిలో మీకు మెయిన్స్ వచ్చింది. అది గాలివాటం కాదు, మీరు సబ్జెక్టులో చూపించిన దమ్ము. దానిని నిర్లక్ష్యం చేయకండి.

ఇంకోవిషయం మీకు చెప్పమంటారా? ప్రిలిమ్స్ రావటానికి ముందే, పాపం మెయిన్స్ రెండు పేపర్లు బాగా బాగా చదివి పెట్టుకొని తృటిలో ప్రిలిమ్స్ చేజార్చుకుని బాధపడుతున్న వారు ఎందరో ఉన్నారు. వారు నాకు ఫోన్ చేసి ఎంత బాధ పడుతున్నారో తెలుసా? పాపం కన్నీళ్ళు పెట్టుకుంటున్నారు. ఎంతగా అంటే గుండెలు బరువెక్కేలాగా! వారికి నేను చెపుతున్నది ఏమిటి? "బాధపడకండి, వచ్చే ఆరు నెలల్లో మరో గ్రూప్-2 నోటిఫికేషన్ వస్తుంది. వచ్చే ప్రభుత్వం ఇస్తుంది. మీ కొరకు కాలం ఏదయినా చేయిస్తుంది. కొద్దిగా కన్నీళ్ళు తుడుచుకొని ధైర్యంగా ఉండండి....ప్లీజ్" అని చెపుతున్నా.

**అలసత్వాన్ని వదిలేయండి..**

ఈ ఆర్టికల్ చదివి అయినా సరే, మీలోని అలసత్వాన్ని వదిలేయండి. లేచి నిలబడండి. మీకు అర్థం కావటం లేదా ? మీరు ప్రిలిమ్స్ పాసయ్యారు. మరి మెయిన్స్ ప్రిపరేషన్‌ని ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు? మీ కొరకే కదా! నేను 1:100 రేషియోని ప్రయత్నం చేసి ఆ రేషియోని తెచ్చింది? మరీ మరీ చెపుతున్నాను మెయిన్స్ ప్రిపరేషన్ గట్టిగా చేయండి. ఇప్పుడు మీరు చేస్తున్న ప్రిపరేషన్ చాలదు. ఇక ఎన్నికలు అయిపోయాయా, ఇక మిగిలింది మీ పరీక్షనే. మెయిన్స్ వాయిదా? పడుద్దా లేదా? అనేది తరువాత సంగతి. మీకున్న ఈ కొద్ది కాలాన్ని చక్కగా సద్వినియోగం చేసుకోండి.

నేను రెండు మూడు చోట్ల చూసాను. ఎన్నికల డ్యూటీల్లో ఉన్న ఇద్దరు ముగ్గురు కానిస్టేబుల్స్ ఆ డ్యూటీలో ఉండే ఎర్రటి ఎండలో నీడ తగిలీ తగలని చెట్ల కింద ఒకపక్క డ్యూటీ చేస్తూనే మరోపక్క సమయం దొరికినప్పుడల్లా ప్రిపేరవుతున్నారు. మరి ఏ డ్యూటీ లేకుండా మెయిన్స్ ప్రిపరేషన్ మీద కూర్చున్న మీరు స్టడీ సెంటర్లలోనో, చల్లటి ఇళ్ళల్లోనో ఉండి మరెంతగా చదవాలి? ఒకసారి ఆలోచించండి.

**జీవితం అనేది నిరంతర యుద్ధము.**
**ఆ యుద్ధంలో పోరాటాలుంటాయి,పౌరుషాలుంటాయి.**
**ప్రాణాలుంటాయి,**
**కన్నీళ్ళుంటాయి...**
**కానీ లక్ష్యం ఏమిటి?**
**యుద్ధంలో గెలవడం.....!**
**థాంక్యూ!**



హిస్టరీ రఫీ సార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

## గ్రూప్-2 మెయిన్స్ ఎ.పి. ప్రి హిస్టరీ

**1. మెసోలిథిక్ కాలంలో కనుగొనబడిన రాతి పనిముట్లు సాధారణంగా చిన్నవి మరియు వీటిని ఏమి అంటారు?**
1. బైఫేస్ 2 మైక్రోబ్లేడ్
3. మైక్రోలిత్స్
4. పైన పేర్కొన్న వాటిలో ఒకటి కంటే ఎక్కువ

**2. క్రింది వాటిలో ప్రారంభ భారతీయ పురావస్తు శాస్త్రంలో ప్రధానకాలాల యొక్క సరైన కాలక్రమం ఏది?**
ఎ. ప్రాచీన శిలాయుగం బి. మెసోలిథిక్
సి. నియోలిథిక్ డి. హరప్పా నాగరికత
1. సి,బి,ఎ,డి 2. ఎ,బి,సి,డి
3. ఎ,సి,బి,డి 4. ఎ,బి,సి,డి

**3. రాతియుగం యొక్క తరువాతి కాలంలో జంతువుల పెంపకాన్ని మొదటిసారి చూసింది ఏది?**
1. పాలియోలిథిక్ యుగం
2. చాల్కోలిథిక్ యుగం
3. నియోలిథిక్ యుగం
4. మెసోలిథిక్ యుగం

**4. ప్రాచీన శిలాయుగం (పాత రాతియుగం) ప్రజల ప్రధాన వృత్తి?**
1. వేటాడటం 2. వ్యవసాయం
3. పశుసంరక్షణ 4. చేపలు పట్టడం

**5. క్రింది ప్రకటనలను పరిశీలించండి**
1. జంతువుల పెంపకం మెసోలిథిక్ కాలంలో ప్రారంభమైనది.
2. తృణధాన్యాల సాగు మొదట నవీన శిలాయుగంలో ప్రారంభమైనది.
3. మెసోలిథిక్ కాలం యొక్క ప్రధాన లక్షణం పెద్దరాతి పనిముట్లు.

**పై ప్రకటనలలో ఏది సరైనది/ఏవి సరైనవి?**
1. 1 మాత్రమే 2. 1,3 మాత్రమే
3. 1, 2 మాత్రమే 4. 2, 3 మాత్రమే

**6. ఉత్పత్తి పిడుగు అనే పదం ఏ గుహలలో రాసి ఉన్నది?**
1. ఉండవల్లి గుహలు
2. అక్కన్న మాదన్న గుహలు
3. బేతంచర్ల గుహలు 4. బెలుం గుహలు

**7. బృహత్ శిలాయుగం కాలం నాటి వ్యవసాయ పద్ధతులలో సూచన చేసే అంశం ఈ క్రింది వానిలో ఏది?**
ఎ. ఇనుప నాగళ్ళు మరియు ఇనుప కొడవళ్ళు వాడడం
బి. పెంపుడు జంతువులను మచ్చిక చేసుకోవడం
సి. నదీతీరాల వద్ద తమ నివాసాలను ఏర్పాటు చేసుకోవడం
1. ఎ,బి 2. ఎ,బి,సి
3. ఎ,సి 4. సి,డి

**8. బృహత్ శిలాయుగం కాలం నాటి నివాసాల నిర్మాణాలలో సరికానిది గుర్తించండి?**
1. ఒకే ప్రణాళికతో కూడిన అండాకార, వృత్తాకార, దీర్ఘ చతురస్రాకారంలో నిర్మించిన ఇండ్లు.
2. బంకమట్టితో నిర్మాణం చేసిన గోడలు కలిగిన ఇండ్లు.
3. ఇనుముతో కూడిన పరిజ్ఞానం గల బహుళ అంతస్తుల ఇండ్లు
4. కలప స్తంభాలతో గడ్డితో నేసిన పూరి కప్పులతో కూడిన ఇండ్లు.

**జవాబులు :**
1)3, 2)2, 3)4, 4)1, 5)3, 6)2, 7)2, 8)3

# GENERAL ENGLISH for All Competitive Exams

(Continued from last week..)

## TENSES

* **Interogative Structure:** Do/Does + S + $V_1$ + O?

* ఈ structure లో do/does లు వాక్య ప్రారంభంలో ఉండును. I, We, You, They కి **do** ని he, she, it కి **does** ఉపయోగిస్తాం.

| | | | |
|---|---|---|---|
| 1. | They watch T.V. daily. | → | Positive |
| | Do they watch T.V. daily? | → | Interrogative |
| 2. | She drinks coffee daily? | → | Positive |
| | Does she drink coffee daily? | → | Interrogative |

* **Change the following into interrogative sentence**

1) Lakshmi sings well — A) Does Lakshmi sing well?
2) You work well. — A) Do you work well?
3) Hari and Ravi play in the garden. — A) Do Hari and Ravi play in the garden.
4) They watch T.V. daily — A) Do they watch T.V. daily?
5) Srilekha cooks food well. — A) Does Srilekha cook food well?

ఈ interrogative structure లో wh - question structure:

Wh - word + do/does + S + $V_1$ + O?

1) Where does she go daily?
2) Why does he drink coffee daily?
3) How do Hari and Ravi play in the garden daily?

2) **Universal truths** (విశ్వ సత్యాలు):

* The sun rises in the east.
* The sun sets in the west.
* The earth moves round the sun.
* The sun is a big star.
* The earth is round.
* The stars are bright at night.

3) **General truths** (సాధారణ సత్యాలు):

* The cow gives milk.
* Water boils at 100 degree centigrade.
* Tigers live in a forest.
* Gold is yellow.
* Babies cry when they are hungry.
* Nights are cool in summer.
* Mosquitoes spread malaria.
* Honey is sweet.
* India is a big country.
* Delhi is the capital of India.
* Wood floats on water.
* Flowers smell sweet.
* Iron is a metal.
* Farmers grow crops.
* The Hindus burn the dead.
* Christians attend church regularly.
* Mathematics is a difficult subject.
* It rains in rainy season.
* Dogs bark at strangers.
* Birds fly in the air.

4) **Proverbs** (సామెతలు)

* Empty vessels make much noise.
* Barking dogs seldom bite.
* All that glitters is not gold.
* Honesty is the best policy.
* Fortune favours the brave
* Man is mortal.

5) **Fixed Schedules** (నిర్ణయించిన ప్రణాళికలు)

* We celebrate the Republic day on 26th January.
* The school reopens on 12th June.
* The C.M. visits our village tomorrow.

### 2. PRESENT CONTINUOUS TENSE

* ప్రస్తుతం మనకంటి ముందు జరుగుతున్న పనులను తెలియపరుచుటకు ఈ **tense** ని ఉపయోగిస్తాం.

Ex: ఆమె ఇప్పుడు ఒక ఉత్తరం రాయుచున్నది.
She is writing a letter now.

**Structure:** S + is/are/am + $V_1$ + ing + O

* **Agreement**: Subject కి verb ను జోడించుట.

| | | |
|---|---|---|
| I | → | am + $V_1$ + ing |
| we, you, they | → | are + $V_1$ + ing |
| he, she, it | → | is + $V_1$ + ing |
| 3rd (singular) | → | is + $V_1$ + ing |
| 3rd (plural) | → | are + $V_1$ + ing |

* Negative structure : S + is/am/are + not + $V_1$ + ing + O
* Interrogative structure : Is/am/are + S + $V_1$ + ing + O?

**Indications (గుర్తులు)**

now (ఇప్పుడు), at present (ఈ సమయంలో), at this moment (ఈ క్షణంలో), see (చూడు), look (చూడు), hear (విను), still (ఇప్పటికీ), soon (త్వరగా), very soon (చాలా త్వరగా), in a few minutes (కొద్ది నిమిషాలలో), don't disturb (ఆటంక పరచవద్దు), don't make a noise (అర్థం చేయవద్దు), keep quiet (చప్పుడు చేయవద్దు).

**Examples**

1) I .................... (sing) a song now. Ans: **am singing**
2) See, the birds ................ (fly) in the air. Ans: **are flying**
3) It ................. (snow) outside now. Ans: **is snowing**
4) keep quiet ! The meeting ..................(go) on. Ans: **is going**
5) Her eys are watering, she .................(cut) onions Ans: **is cutting**
6) save him, he..............(drown) in the water. Ans: **is drowning**
7) Take an umbrella, it.............. (rain) heavily. Ans: **is raining**
8) Don`t call her out, she ..............(bathe) Ans: **is bathing**
9) The workers are busy, they...............(build) a wall. Ans: **are building**
10) Listen, he ................(sing). Ans: **is singing**
11) Don`t disturb him, he..............(sleep). Ans: **is sleeping**
12) Don`t make a noise, the baby...............(sleep). Ans: **is sleeping**
13) Catch him, he................(run). Ans: **is running**
14) Don`t take the book my brother.................(read) it Ans: **is reading**
15) the old man is silent, He...................(ponder) on what advise he has to give to the solider. Ans: **is pondering**
16) He has not done his home work, He............(do) it now. Ans: **is doing**
17) My shirt is dirty. I .............. (wash) it. Ans: **am washing**

**Note** : ఈ క్రింది తెలుపబడిన verbs ను continuous tense లో వ్రాయరాదు. అనగా ఈ verbs కు $v_1$ + ing రూపం రాయరాదు. వీటిని ఇచ్చి present cointinuous tense యొక్క గుర్తులు ఇచ్చినట్లయితే ఆ verbs ను simple present లో వ్రాయాలి.

| | |
|---|---|
| **verbs of pereception\senses** | see, hear, smell, teste, notice, recognize |
| **verbs of appearing** | appear, look, seem |
| **verbs of emotion** | want, wish, desire, feel, like, love, hope, refuse, prefer, behave, hate |
| **verbs of thinking** | think, suppose, believe, know, understand, remember, forget, agree, consider, trust, expect, need, imagine, mean, mind |
| **verbs of possession** | have, own, possess.belong, contain, cosist, owe |
| **other verbs** | suggest, fear, find, promise, refuse, mind |

1) The Rose is smelling sweet now. (×)
The Rose smells sweet now. (✓)
2) She is seeming sad now. (×)
She seems sad now. (✓)
3) We are loving our parents at present. (×)
We love our parents at present. (✓)
4) She is feeling sad now. (×)
She is feels sad now. (✓)

**Note:** "look" అనే verb ఒక వ్యక్తి యొక్క appearance ను తెలియజేయునపుడు దీని ప్రక్కన "$V_1$ + ing" రూపం ఉపయోగించరాదు.

* She looks sad now.
* He looks happy now.

**KVR Sir**, Director, **KVR English Academy**
**Dilsukh Nagar**, **Hyderabad** **Cell 9391057113**



ఏఎస్‌సీ, బ్యాంక్ ఎగ్జామ్ స్పెషల్

# ఆర్థిక గణాంకశాస్త్రము

## ప్రాథమిక అంశాలు

ప్రస్తుత పోటీ పరీక్షలలో విజయం సాధించాలంటే ఆర్థిక మరియు గణాంక శాస్త్రాల ప్రాముఖ్యత గురించి బాగా చదవాలి.

అర్థశాస్త్రములో గణాంకశాస్త్ర పరిధి ఎలా ఉంటుంది? అర్థశాస్త్ర పరిధితో పాటు ఒకవ్యక్తి, సంస్థ లేదా దేశం యొక్క స్థితిగతులను ఒకక్రమ పద్ధతిలో అభివృద్ధి స్థాయిలో నడిపించగలిగేదే గణాంకశాస్త్రం. ఇందులో ప్రాథమిక అంశాలను గురించి పూర్తి వివరాలను ఇస్తున్నాము.

**ప్రాథమిక దత్తాంశం :**
- ఒక నిర్దిష్ట విషయసేకరణ ఉద్దేశ్యంతో మొదటగా సేకరించబడిన దత్తాంశమును ప్రాథమిక దత్తాంశం అంటారు.

**ద్వితీయ దత్తాంశం:**
- ప్రాథమిక దత్తాంశం నుండి ఇతర అంశాల పరిశీలనకు తీసుకున్న దత్తాంశ భాగాలను ద్వితీయ దత్తాంశం అంటారు.

**దత్తాంశ సేకరణ :**
- గణాంక విచారణ యొక్క లక్ష్యాలను నెరవేర్చుటకు అవసరమైన సమాచారమును సేకరించుటను దత్తాంశ సేకరణ అంటారు.

**శాంపిల్ :**
- గణాంక అధ్యయనం కొరకు జనాభా నుండి తీసుకున్న లేక తీసుకొనుటకు నిర్ణయించిన సంఖ్యను లేక యూనిట్‌ను శాంపిల్ అంటారు.

**జనాభా :**
- గణాంక శోధన యొక్క పరిధి యందు కలిసి ఉన్న మొత్తం పరిశీలనలను జనాభా అంటారు.

**స్తరితము :**
- స్తరిత యాదృచ్ఛిక ప్రతిచయన విధానములోని జనసంఖ్యలోని వివిధ యూనిట్లను గ్రూపులుగా విభజిస్తారు. ఈ విధంగా విభజించిన ప్రతిగ్రూపును స్తరితము అంటారు.

**కోటా ప్రతిచయనం :**
- జనాభాను వివిధ సమూహాలుగా విభజించిన వాటిని కోటా అంటాము. ఆ సమూహాలను వివిధ గణికులకు కేటాయించి వారిని ఈ కోటాలోని అంశాలకు లోబడి, వారినుండి దత్తాంశాన్ని సేకరించు విధానమును కోటా ప్రతిచయనం అంటారు.

**యాదృచ్ఛిక ప్రతిచయనం :**
- జనాభాలోని ప్రతి అంశానికి లేక ఒక యూనిట్‌కు ప్రతిచయనం నందు భాగము పంచుకొనుటకు అవకాశము ఉండు విధానమును యాదృచ్ఛిక ప్రతిచయనం అంటారు.

**వర్గీకరణ :**
- దత్తాంశాన్ని గ్రూపులుగా లేక తరగతులుగా విభజించు ప్రక్రియను వర్గీకరణ అంటారు.

**గణాంక దోషం :**
- వాస్తవ విలువలకు, అంచనా విలువలకు గల తేడాను గణాంక దోషం అంటారు.

**వ్యక్తిగత పరిశీలనలు :**
- వివిధ అంశాల విలువలను ఒకదాని తరువాత మరియొక దానిని వ్యక్తిగతంగా చూపిన యెడల వాటిని వ్యక్తిగత పరిశీలనలు అంటారు.

**కాలశ్రేణులు :**
- ఒక విషయానికి సంబంధించి వివిధ కాలాలు లేక సంవత్సరాల యొక్క గణాంకాల శ్రేణిని కాలశ్రేణులు అంటారు.

**విచ్ఛిన్న శ్రేణులు :**
- ఈ విధానంలో దత్తాంశములోని చలనాలను విచ్ఛిన్న సంఖ్యల క్రింద వేరువేరుగా చూపుతారు. వ్యాప్తి దృష్టిలో వాటిని గ్రూపులుగా విభజించరు.

**అవిచ్ఛిన్న శ్రేణులు :**
- వ్యాప్తి భావంలో దత్తాంశాన్ని తెలుపుతారు. అనగా గ్రూపులుగా తరగతి అంతరాలు ఉండునట్లు విభజించి చూపుతారు.


**మధ్యవిలువ :**
- అవిచ్ఛిన్న శ్రేణులందు తరగతి యొక్క ఎగువ మరియు దిగువ హద్దుల సగటును మధ్యవిలువ అంటారు.

**తరగతి అంతరం :**
- దత్తాంశములోని ప్రతి తరగతి యొక్క కొలతను తరగతి అంతరం అంటారు.

**తరగతి పౌనఃపున్యము :**
- ఒక నిర్దిష్ట తరగతి నందు ఉన్న పరిశీలనల సంఖ్యను తరగతి పౌనఃపున్యము అంటారు.

**సంచిత పౌనఃపున్యము :**
- ముందున్న తరగతుల మొత్తం పౌనఃపున్యానికి ఈ తరగతి పౌనఃపున్యము కలిపితే వచ్చేది సంచిత పౌనఃపున్యము అవుతుంది.

**ప్రశ్నావళి:**
- ఒక శోధనకు పరిమితం అయినటువంటి ప్రశ్నల జాబితాను ప్రశ్నావళి అంటారు. దీనియందు ప్రశ్నలు ఉండి, జవాబులు వ్రాయుటకు ఖాళీ ఉంటుంది.




## ద్విపరిమాణ చిత్రాలు అంటే...?

**పట్టీకరణ :**
- నిలువ మరియు అడ్డువరుసలందు గల సంఖ్యా దత్తాంశమును ఒక చక్కని పద్ధతిలో అమర్చుటను పట్టీకరణ అంటారు.

**బారుచిత్రాలు :**
- వీటిని ఏక పరమాణ చిత్రాలు అంటారు. ఎందుకనగా దత్తాంశాన్ని చూపుటకు లేక వివరించుటకు వాటి పొడుగును మాత్రమే పరిగణనలోనికి తీసుకుంటారు.

**ద్విపరిమాణ చిత్రాలు:**
- ఒక బార్ యొక్క పొడవుతో పాటు వాటి వెడల్పును కూడా పరిగణనలోనికి తీసుకున్నట్లయితే వాటిని ద్విపరిమాణ చిత్రాలు అంటారు.

**కార్టోగ్రామ్:**
- ఈ పద్ధతి నందు గణాంక యదార్థాలను రేఖా చిత్రాలు మరియు యాప్‌ల సహాయంతో వివరిస్తారు.

**'పై' రేఖాచిత్రం :**
- ఉప విభాజిత వృత్తాన్ని 'పై' లేక కోణీయ చిత్రం అంటారు. ఈ తరహా చిత్రాలను దత్తాంశం యొక్క మొత్తం విలువలతో పాటుగా వాటియందు ఇమిడి ఉన్న అన్నిరకాల అంశాలను చూపుటకు ఉపయోగిస్తారు.

**బహుళ బార్ చిత్రాలు :**
- ఒక దానితో మరొకటి సంబంధమున్న దత్తాంశాన్ని, ఒక సమాచారాన్ని సమర్పించుటకు ఒకదాని ప్రక్కన మరొకటి బార్‌లుగా చిత్రాలను ఉపయోగిస్తారు. దీనినే బహుళ బార్ చిత్రాలు అంటారు.

**రేఖాచిత్రం:**
- రేఖాచిత్రం ఆధారంగా దత్తాంశ సమర్పణను రేఖాచిత్రం అంటారు. పౌనఃపున్య విభాజనమును రేఖాచిత్రం ద్వారా సమర్పించినచో దానిని పౌనఃపున్య విభాజన రేఖాచిత్రం అంటారు.

**సోపానచిత్రం :**
- దత్తాంశములోని తరగతులను వెడల్పుగా, పౌనఃపున్యాలను పొడవులుగా తీసుకొని గీచిన దీర్ఘచతురస్రాల సముదాయాన్ని సోపానచిత్రం అంటారు.

**ఓజివ్ రేఖ :**
- దత్తాంశములోని వివిధ తరగతుల సంచిత పౌనఃపున్యాలను ఆధారంగా చేసుకొని గీయబడిన రేఖను సంచిత పౌనఃపున్య రేఖ లేక ఓజివ్ రేఖ అంటారు.

**ఫ్రీక్వెన్సీ పాలిగన్ :**
- సోపాన చిత్రంలోని ఒక దీర్ఘచతురస్ర మధ్య బిందువును, ప్రక్క దీర్ఘచతురస్ర మధ్య బిందువుతో కలుపుతూ గీయబడిన రేఖను ఫ్రీక్వెన్సీ పాలిగన్ అంటారు.

**బాండ్ గ్రాఫ్ :**
- ఒక చలనము యొక్క పూర్తి విలువను చూపుటకు ఉపయోగించిన ఒక రేఖను, ప్రతి కాలవ్యవధిని వేరువేరుగా చూపుటకు వీలుగా దానిని ప్రతి కాల వ్యవధి అంతానికి విభజించిన యెడల ఆ రేఖను బాండ్‌గ్రాఫ్ అంటారు.

**నిష్పత్తి స్కేల్ :**
- దత్తాంశములోని అనుపాత లేక సాపేక్ష మార్పులను చూపుటకు సాధారణ స్కేలు కాకుండా సంవర్గమాన స్కేలును ఉపయోగిస్తారు. దీనినే నిష్పత్తి స్కేలు అంటారు.

**మిథ్యాధార రేఖ :**
- కొన్ని సమయాలందు దత్తాంశములోని విలువలు చాలా ఎక్కువ పరిమాణంలో ఉన్నప్పుడు అనగా కనిష్ఠ విలువే చాలా ఎక్కువగా ఉన్నప్పుడు, ఆ కనిష్ఠ విలువ రేఖాచిత్రంపై మూలబిందువు నుండి చాలా దూరంలో ఉంటుంది. అందువలన దత్తాంశంలోని విలువ నుండి స్కేలును గీయవచ్చు. అటువంటి సందర్భాలలో మూలబిందువు పైన 'ఎక్స్' అక్షానికి సమాంతరంగా పంక్తుల గీతలు గీస్తారు. దీనిని మిథ్యారేఖ అంటారు.

**అంకగణిత సగటు :**
- ఒక శ్రేణిలోని విలువల మొత్తాన్ని ఆ విలువల సంఖ్యచే భాగించిన యెడల వచ్చిన భాగఫలాన్ని అంకగణిత సగటు అంటారు.

**భారిత సగటు :**
- దత్తాంశములోని వివిధ అంశాలకు వాటి ప్రాధాన్యతను బట్టి భారాలను ఇస్తూ గణన చేయబడిన సగటును భారిత సగటు అంటారు.

**దశాంశాలు :**
- దత్తాంశాన్ని ఆరోహణ లేక అవరోహణక్రమంలో అమర్చినపుడు దానిని 10 సమాన భాగాలు చేసే 9 బిందువులను దత్తాంశాలందురు.

**శతాంశాలు :**
- దత్తాంశాన్ని ఆరోహణ లేక అవరోహణ క్రమంలో అమర్చినపుడు దానిని 100 సమాన భాగాలు చేసే 99 బిందువులను శతాంశాలు అంటారు.

**బాహుళకము :**
- దత్తాంశములో ఎక్కువసార్లు కనిపించే విలువను ఎక్కువ పౌనఃపున్యమును కలిగిన విలువను బాహుళకము అంటారు.

**గుణమధ్యమము :**
- ఎన్ అంశాల ఎన్ వ మూలాన్ని గుణ మధ్యమము అంటారు.

**హరమధ్యమము :**
- ఇచ్చిన విలువల వ్యుత్క్రమాల అంకగణిత సగటు యొక్క వ్యుత్క్రమాన్ని హరమధ్యమము అంటారు.

**వ్యాప్తి:**
- ఒక శ్రేణిలోని అత్యధిక, అత్యల్ప విలువల మధ్య గల తేడాను వ్యాప్తి అంటారు.

**అంతర్ చతుర్థాంశ వ్యాప్తి :**
- ఎగువ, దిగువ చతుర్థాంశాల మధ్య గల తేడాను అంతర్ చతుర్థాంశ వ్యాప్తి అంటారు.

**చతుర్థాంశ విచలనం :**
- ఎగువ, దిగువ చతుర్థాంశాల బేధం యొక్క సగటును చతుర్థాంశ విచలనం అంటారు.

**విస్తరణ :**
- ఒక సగటు చుట్టూ విస్తరించి ఉన్న సంఖ్యాదత్తాంశం యొక్క కొలమానాన్ని దత్తాంశం యొక్క విస్తరణ అంటారు.

**మాధ్యమిక విచలనం :**
- అంకమధ్యమం లేక మధ్యగతం నుండి ప్రతి విలువకు గల విచలనాల ధన, ఋణ గుర్తులను వదిలివేస్తూ నిర్ణయించబడిన సగటును మాధ్యమిక విచలనం అంటారు.

**ప్రామాణిక విచలనం :**
- అంకమధ్యమం నుండి వచ్చిన విచలనాల వర్గాల యొక్క సగటును వర్గమూల విలువలను ప్రామాణిక విచలనం అంటారు.

**విచరణ :**
- ఆర్.ఏ. ఫిషర్ ప్రకారం విచరణ అనగా ప్రామాణిక విచలనం యొక్క వర్గాన్ని విచరణ అంటారు.

**విచరణ గుణకం :**
- ప్రామాణిక విచలనాన్ని అంకమధ్యమంచే భాగించి దానికి 100చే గుణించగా లభించే విలువను విచరణ గుణకం అంటారు.

**వైషమ్యం :**
- విభాజకము యొక్క స్వభావాన్ని, రూపురేఖను తెల్పునదే వైషమ్యం.

**మాధ్యమిక విచలన గుణకం :**
- మాధ్యమిక విచలనాన్ని సగటుచే భాగించగా లభించునదే మాధ్యమిక విచలన గుణకం.

**స్కాటర్ పటాలు :**
- రెండు దత్తాంశాల మధ్య గల సంబంధమును చూచినంతనే తెలుసుకో గల పటాలను స్కాటర్ పటాలు అంటారు.

# TSPSC Group-I Group-II Exams

# తెలంగాణ జాగ్రఫీ

**తెలంగాణ ఖనిజాలు**

తెలంగాణ రాష్ట్రం ప్రధానంగా బొగ్గు నిల్వలకు ప్రసిద్ధి. క్వార్ట్జ్ గ్రాఫైట్, ఫెల్డ్‌స్పార్, సున్నపురాయి లాంటి ఖనిజాలు కూడా లభిస్తున్నాయి.

1. **బొగ్గు :** ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్
2. **సున్నపురాయి :** నల్గొండ, ఆదిలాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, వికారాబాద్
3. **మాంగనీస్ :** ఆదిలాబాద్ (తాంసీ, జైనథ్), నిజామాబాద్ (రతంపేట, కందలి)
4. **ముడి ఇనుము :** ఖమ్మం (బయ్యారం), ఆదిలాబాద్ (ఉట్నూర్, లక్సెట్టిపేట), కరీంనగర్, వరంగల్ (ధర్మసాగర్)
5. **రాగి :** ఖమ్మం (మైలారం)
6. **క్వార్ట్జ్ :** మహబూబ్‌నగర్, రంగారెడ్డి
7. **కోరండమ్ :** ఖమ్మం. మైకా – ఖమ్మం, బైరైటీస్ (ముగ్గురాయి)–ఖమ్మం
8. **పాలరాయి :** ఖమ్మం గార్నెట్–ఖమ్మం
9. **బొగ్గు :** వరంగల్, ఖమ్మం
10. **ఫైర్ క్లే :** ఆదిలాబాద్
11. **క్రోమైట్ :** ఖమ్మం
12. **వజ్రాలు :** మహబూబ్‌నగర్‌లోని బొల్లారం, అమరగిరి, సోమశిల, మద్దెమడుగు, కృష్ణానది లోయ, రంగారెడ్డి, కోయిలకొండ, దేవరకద్ర
13. **రాతినార (ఆస్‌బెస్టాస్) :** మహబూబ్‌నగర్ జిల్లాలోని కోల్వాపూర్
14. **గ్రానైట్ :** కరీంనగర్
15. **యురేనియం:** నల్గొండ జిల్లా లంబాపూర్, పులిచర్ల, నమ్మాపురం, యెల్లాపురం, కరీంనగర్, మహబూబ్‌నగర్.
16. **బంగారం :** ఖమ్మం (గోదావరి, కిన్నెరసాని నదుల కలయిక), వరంగల్ (మంగపేట, ఆత్మకూర్), మహబూబ్‌నగర్ (ఆటుకూరు, గద్వాల్)
17. **బొగ్గు :** 1871లో డా. కింగ్ అనే శాస్త్రవేత్త ఖమ్మం జిల్లా ఇల్లెందు ప్రాంతంలో బొగ్గు నిక్షేపాలను కనుగొన్నారు.

1920 డిసెంబరు 23న సింగరేణి సంస్థ ఏర్పడింది. ఏ గ్రేడ్ బొగ్గు నిల్వలు అధికంగా గల జిల్లా వరంగల్. బొగ్గు అధికంగా గల జిల్లాలు ఆదిలాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి. బొగ్గు అధికంగా ఉత్పత్తి చేయు జిల్లా ఖమ్మం. 2005లో సింగరేణి కాలరీస్ సంస్థ గోల్డెన్ పికాక్ అవార్డును పొందింది.

18. **స్ఫటికం :** నల్గొండ (దామెరచర్ల, నిడమనూరు, చర్గొండ)

1. **క్రింది ఏ అవిభాజిత జిల్లాలు తెలంగాణలో ఎక్కువ గనుల ఆధారిత ఆదాయాన్ని ఇస్తున్నాయి?**
   1. కరీంనగర్, ఖమ్మం, ఆదిలాబాద్
   2. మహబూబ్‌నగర్, నల్గొండ, రంగారెడ్డి
   3. రంగారెడ్డి, మెదక్, నల్గొండ
   4. నిజామాబాద్, మెదక్, రంగారెడ్డి
2. **క్రింది వాటిని పరిశీలింపుము**

   ప్రతిపాదన (ఎ) – నాణ్యమైన ఏ–గ్రేడ్ బొగ్గు నిల్వలు భూపాలపల్లి జిల్లాలో ఉన్నవి.

   కారణం (ఆర్) – బొగ్గును నల్లబంగారం అని పిలుస్తారు.
   1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
   2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
   3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
   4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.
3. **తెలంగాణలో ఇనుప ఖనిజాల నిల్వలు ఎక్కువగా గల ప్రాంతం ఏది?**
   1. ఏటూరి నాగారం 2. మణుగూరు
   3. బయ్యారం 4. అచ్చంపేట
4. **క్రింది వానిలో సరైన దానిని గుర్తించుము.**

   ఎ. రాగి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మైలారం ప్రాంతంలో లభ్యమవుతుంది.

   బి. రాగి మరియు తగరం కలిపి కంచు తయారు చేస్తారు.

   సి. రాగి, జింక్ మరియు నికెల్ కలిపి జర్మన్ సిల్వర్ తయారుచేస్తారు.

   డి. రాగిని నాగర్ కర్నూల్, వనపర్తి, మహబూబ్‌నగర్ జిల్లాలు ఉత్పత్తి చేస్తున్నాయి.
   1. ఎ మరియు బి 2. బి మరియు సి
   3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి
5. **క్రింది వాటిని జతపరుచుము.**

| | |
|---|---|
| 1. పచ్చబంగారం | ఎ. చాల్కో పైరైట్ |
| 2. ఎర్రబంగారం | బి. రాగి |
| 3. నల్లబంగారం | సి. బొగ్గు |
| 4. తెల్ల బంగారం | డి. పత్తి |

   1. 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
   2. 1–ఎ, 2–బి, 3–డి, 4–సి
   3. 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
   4. 1–సి, 2–డి, 3–ఎ, 4–బి
6. **యురేనియం నిక్షేపాలు ఏ జిల్లాల్లో కలవు?**
   1. ఆదిలాబాద్ 2. యాదాద్రి భువనగిరి
   3. నల్గొండ 4. నిజామాబాద్
7. **వజ్రాలకు సంబంధించి సరైన అంశాలను పరిశీలింపుము**

   ఎ. తెలంగాణలో కోయిలకొండ – దేవరకద్ర ప్రాంతంలో వజ్రాల నిక్షేపాలు బయటపడ్డాయి.

   బి. వజ్రాల యొక్క నాణ్యతను 4 'సి'లు అంటారు.

   సి. కొల్లాపూర్, అచ్చంపేట, బొల్లారం, సోమశిల ప్రాంతాలలో వజ్రాల నిక్షేపాలున్నాయి.

   డి. భూమి మీద ఏర్పడిన సహజ అత్యంత దృఢ పదార్థం
   1. ఎ మరియు బి 2. బి మరియు సి
   3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి
8. **2020–21 నివేదిక ఆధారంగా ఖనిజాల ద్వారా అత్యధిక ఆదాయం లభించిన మొదటి మూడు జిల్లాలు వరుస క్రమంలో అమర్చండి.**
   1. సూర్యపేట, సిద్దిపేట, కరీంనగర్
   2. కరీంనగర్, సిద్దిపేట, సూర్యాపేట
   3. సిద్దిపేట, కరీంనగర్, సూర్యాపేట
   4. కరీంనగర్, సూర్యాపేట, సిద్దిపేట.
9. **క్రోమైట్ ఎక్కువగా లభించే జిల్లా ఏది?**
   1. ఖమ్మం 2. భద్రాద్రి కొత్తగూడెం
   3. పైరెండు 4. ఏదీకాదు
10. **క్రింది వాటిని పరిశీలింపుము**

    ప్రతిపాదన (ఎ) – గ్రాఫైట్‌ను నల్లసీసం అని పిలుస్తారు.

    కారణం (ఆర్) – గ్రాఫైట్‌ను పెన్సిళ్ళు, రంగులు, మూసల తయారీలో ఉపయోగిస్తారు.
    1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
    2. (ఎ) మరియు (ఆర్) సరైనవే కాని (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
    3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
    4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.
11. **క్రింది వాటిని జతపరుచుము**

| | |
|---|---|
| 1. బొగ్గు | ఎ. కరీంనగర్ |
| 2. ముడిఇనుము | బి. ఆదిలాబాద్ |
| 3 మాంగనీసు | సి. మహబూబాబాద్ |
| 4. గ్రానైట్ | డి. భద్రాద్రి కొత్తగూడెం. |

    1. 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
    2. 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
    3. 1–సి, 2–డి, 3–బి, 4–ఎ
    4. 1–బి, 2–సి, 3–ఎ, 4–డి
12. **భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ముదిగొండ క్రింది వానిలో దేనికి ప్రసిద్ధి?**
    1. ఇసుకరాయి 2. పాలరాయి
    3. గెలాక్సి గ్రానైట్ 4. కయొనైట్
13. **క్రింది వాటిని జతపరచుము**

| ఇనుప ఖనిజ ధాతువు | ఫెర్రస్ శాతం |
|---|---|
| 1. మాగ్నటైట్ | ఎ. 72% |
| 2. హెమటైట్ | బి. 70% |
| 3. లియోనైట్ | సి. 60% |
| 4. సెడరైట్ | డి. 50% |

    1. 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
    2. 1–బి, 2–డి, 3–సి, 4–ఎ
    3. 1–సి, 2–డి, 3–బి, 4–ఎ
    4. 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
14. **క్రింది వాటిని పరిశీలింపుము :**

    ప్రతిపాదన (ఎ) – బంగారంలో తెలుపు, పసుపు, ఆకుపచ్చ బంగారం అనే గ్రూపులు ఉంటాయి.

    కారణం (ఆర్) – ఆకుపచ్చ బంగారంలో అధికశాతం బంగారం ఉంటుంది.
    1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
    2. (ఎ) మరియు (ఆర్) సరైనవే కాని (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
    3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
    4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.



## తెలంగాణ ఖనిజ సంపద

15. **క్రింది వానిలో సరైన అంశాలను గుర్తించండి.**

    ఎ. ముగ్గురాయిని ఆంగ్లంలో బైరైటీస్ లేదా హెవీస్ స్పార్ అని పిలుస్తారు.

    బి. రంగులు, రబ్బరు, వస్తువులు, పేపర్, రసాయనాల పరిశ్రమల్లో ముగ్గురాయిని వాడుతారు.

    సి. తెలంగాణలో ఖమ్మం జిల్లాలో బైరైటీస్ నిక్షేపాలు పుష్కలంగా ఉన్నాయి.

    డి. బైరైటీస్ విస్తరించిన జిల్లాలు – మహబూబ్‌నగర్, ఖమ్మం
    1. ఎ మరియు బి 2. బి మరియు సి
    3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి
16. **క్రింది వానిలో సరికాని జత ఏవి?**

| బొగ్గురకం | కార్బన్ శాతం |
|---|---|
| 1. ఆంథ్రసైట్ | 92–98% |
| 2. బిట్యుమినస్ | 50–80% |
| 3. పీట్ | 100–200% |
| 4. లిగ్నైట్ | 30–50% |

17. **తెలంగాణలో కలర్ గ్రానైట్ అత్యధికంగా ఉత్పత్తి చేస్తున్న జిల్లా ఏది?**
    1. వరంగల్ 2. కరీంనగర్
    3. నల్గొండ 4 రంగారెడ్డి
18. **క్రింది వాటిని పరిశీలింపుము**

    ప్రతిపాదన (ఎ) – దక్షిణ భారతదేశంలో బొగ్గును ఉత్పత్తి చేసే ఏకైక రాష్ట్రం తెలంగాణ.

    కారణం (ఆర్) – తెలంగాణలోని ఖమ్మం జిల్లాను భూగర్భ ఖనిజశాలగా పేర్కొంటారు.
    1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
    2. (ఎ) మరియు (ఆర్) సరైనవే కాని (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
    3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
    4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.
19. **క్రింది వాటిని జతపరుచుము**

| | |
|---|---|
| 1. గ్రాఫైట్ | ఎ. ఖమ్మం |
| 2. ఫైర్ క్లే | బి. ఆదిలాబాద్ |
| 3. రాగి | సి. భద్రాద్రి కొత్తగూడెం |
| 4. సున్నపురాయి | డి. సూర్యాపేట |

    1. 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
    2. 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
    3. 1–సి, 2–డి, 3–బి, 4–ఎ
    4. 1–బి, 2–డి, 3–ఎ, 4–సి
20. **క్రింది వానిలో ఇంధన ఖనిజం కానిది ఏది?**
    1. పెట్రోలియం 2. బొగ్గు
    3. సహజవాయువు 4. థోరియం
21. **క్రింది వానిలో సరైన అంశాలను గుర్తించండి?**

    ఎ. రాష్ట్రంలో అత్యధిక మినరల్ పరిశ్రమలు జోగులాంబ గద్వాల్ జిల్లాలో ఉన్నాయి.

    బి. మనరాష్ట్రంలో అతిపెద్ద యురేనియం నిక్షేపాలు నల్గొండ జిల్లాలో లభ్యమవుతున్నాయి.

    సి. షాబాద్ బండలను తాండూరు నీలి సున్నపురాయి బండలని అంటారు.

    డి. తెలంగాణలో వివిధరకాల శిలలు, ఖనిజాలు ఉండడం వలన రత్నగర్భ అని పిలుస్తారు.
    1. ఎ మరియు బి 2. బి మరియు సి
    3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి మరియు డి
22. **2020–21 నివేదిక ఆధారంగా గనులు, ఖనిజాల ద్వారా అత్యల్ప ఆదాయం లభించే చివరి 3 జిల్లాలు వరుసక్రమంలో అమర్చండి?**
    1. వనపర్తి, జోగులాంబ గద్వాల్, కొమురంభీం ఆసిఫాబాద్
    2. కొమురంభీం ఆసిఫాబాద్, వనపర్తి, జోగులాంబ గద్వాల్
    3. జోగులాంబ గద్వాల్, వనపర్తి, కొమురం భీం ఆసిఫాబాద్
    4. జోగులాంబ గద్వాల్, కొమురంభీం ఆసిఫాబాద్, వనపర్తి
23. **క్రింది వాటిని జతపరుచుము**

| | |
|---|---|
| 1. లోహ ఖనిజం | ఎ. వజ్రం |
| 2. అలోహ ఖనిజం | బి. సహజవాయువు |
| 3. అణు ఖనిజం | సి. బంగారం |
| 4. ఇంధన ఖనిజం | డి. యురేనియం |

    1. 1–ఎ, 2–బి, 3–సి, 4–డి
    2. 1–సి, 2–ఎ, 3–డి, 4–బి
    3. 1–డి, 2–సి, 3–బి, 4–ఎ
    4. 1–సి, 2–డి, 3–బి, 4–ఎ
24. **క్రింది వాటిని పరిశీలింపుము**

    ప్రతిపాదన (ఎ) – ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ మూలకాల రసాయనిక సమ్మేళనాలే ఖనిజాలు.

    కారణం (ఆర్) – ఖనిజ వనరుల అధ్యయనాన్ని మినరాలజీ అంటారు.
    1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
    2. (ఎ) మరియు (ఆర్) సరైనవే కాని (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
    3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
    4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.

**జవాబులు :**

1)1, 2)2, 3)3, 4)4, 5)1, 6)3, 7)4, 8)2, 9)3, 10)1, 11)2, 12)2, 13)4, 14)1, 15)4, 16)3, 17)2, 18)2, 19)1, 20)4, 21)4, 22)3, 23)2, 24)1



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ, హైదరాబాద్.

# APPSC Group -1 Prelims General Studies
# సైన్స్ & టెక్నాలజి

ఇటీవల కాలంలో APPSC,TSPSC ప్రశ్నాపత్రాలో కాన్సెప్ట్‌బేస్ట్ ప్రశ్నలు ఎక్కువగా వస్తున్నాయి. 17-3- 2024న జరిగిన Group-I ప్రశ్నాపత్రంలోని సైన్స్ & టెక్నాలజీ ప్రశ్నలను, జవాబులను ప్రజ్ఞ పాఠకుల అవగాహన కొరకు అందిస్తున్నాం.

(గత వారం తరువాయి...)

**61. విత్తన ఖజానా (సీడ్ వాల్ట్స్) గురించి ఈ క్రింది ప్రకటనలను పరిగణించండి.**

1. స్వాల్‌బార్డ్ గ్లోబల్ సీడ్ వాల్ట్ నదుపాయం అనేది నార్వేజియన్ స్పిట్స్‌బెర్గెన్ ద్వీపంలో ఏర్పాటు చేయడం జరిగింది మరియు ఇది ప్రపంచంలోనే అతి పెద్ద సురక్షితమైన సీడ్ స్టోరేజ్ వాల్ట్.
2. భారతదేశం యొక్క సీడ్ వాల్ట్ లడఖ్‌లోని చాంగ్ లాలో ఎత్తైన పర్వత మార్గంలో ఉంది.
3. ఇండియన్ సీడ్ వాల్ట్ అనేది నేషనల్ బ్యూరో ఆఫ్ ప్లాంట్ జెనెటిక్ రిసోర్సెస్ మరియు డిఫెన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హై ఆల్టిట్యూడ్ రీసెర్చ్ సంయుక్తంగా నిర్మించాయి.

పైన ఇచ్చిన ప్రకటనలలో ఏది/ఏవి తప్పు?

1. 1 మరియు 2 మాత్రమే
2. 1 మరియు 3 మాత్రమే
3. 2 మాత్రమే
4. పైవేవీ కాదు.

**62. ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం 2024 సందర్భంగా రామ్‌సర్ సైట్ల జాబితాకు కొత్తగా జోడించబడిన భారతదేశంలోని ప్రాంతాలను గుర్తించండి.**

1. కర్రివెట్టి పక్షుల అభయారణ్యం
2. థోల్ సరస్సు వన్యప్రాణుల అభయారణ్యం
3. పిచ్చవరం మడ అడవులు
4. మగడి కెరె కన్జర్వేషన్ రిజర్వ్
5. ఖిందావాన్ వన్యప్రాణుల అభయారణ్యం

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి –

1. 1 మరియు 3 మాత్రమే
2. 2 మరియు 4 మాత్రమే
3. 1 మరియు 4 మాత్రమే
4. 1 మరియు 5 మాత్రమే

**63. ఉమెన్ ఇంజినీర్డ్ శాటిలైట్ (WESAT) గురించి ఈ క్రింది ప్రకటనలను పరిగణించండి**

1. లాల్ బహదూర్‌శాస్త్రి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్, కేరళలోని మహిళా విద్యార్థులచే పూర్తిగా రూపొందించబడిన మరియు అభివృద్ధి చేయబడిన మొదటి భారతీయ ఉపగ్రహం (WESAT)
2. 1 జనవరి, 2024 సెకండరీ పేలోడ్‌లలో ఒకటిగా PSLV-C58/XPoSAT మిషన్‌లో (WESAT) ప్రయోగించబడినది.
3. భారతదేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో వర్షపాతం భూగర్భ జలాలను ఎలా నింపుతుందో అధ్యయనం చేయడానికి వెసాట్ (WESAT) ఉద్దేశించబడినది.

పై ప్రకటనలలో ఏవి సరైనవి?

1. 1 మరియు 2 మాత్రమే
2. 2 మరియు 3 మాత్రమే
3. 1 మరియు 3 మాత్రమే
4. పైవన్నీ

**64. ఈ క్రింది వాటిలో 2050 నాటికి ఉద్గార తగ్గింపు లక్ష్యాన్ని సాధించేందుకు వ్యవసాయ ఉద్గారాలపై పన్ను విధించాలని ప్రతిపాదించిన ప్రపంచంలోని మొదటి దేశం ఏది?**

1. న్యూజిలాండ్
2. మెక్సికో
3. బ్రెజిల్
4. అర్జెంటీనా

**65. Garbhini-GA2 గురించి క్రింది ప్రకటనలను పరిగణించండి :**

1. ఇది రెండవ మరియు మూడవ త్రైమాసికంలో గర్భిణీ స్త్రీలలో పిండం యొక్క వయస్సును ఖచ్చితంగా నిర్ణయించే మొదటి భారతీయ-నిర్దిష్ట కృత్రిమ మేధస్సు (ఏఐ) మోడల్
2. Garbhini-GA2 ని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, మద్రాసు మరియు ట్రాన్స్‌లేషనల్ హెల్త్ సైన్స్ & టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్ (THSTI), ఫరీదాబాద్‌లోని పరిశోధకులు అభివృద్ధి చేసారు.

పై ప్రకటనలలో ఏది/ఏవి సరైనవి?

1. 1 మాత్రమే
2. 2 మాత్రమే
3. 1 మరియు 2 రెండూ
4. పైవేవీ కాదు

**66. కేంద్ర ఔషధ ప్రమాణాల నియంత్రణ సంస్థ (CDSCO), మార్కెట్ ఆమోదం పొందిన భారతదేశం యొక్క మొట్టమొదటి దేశీయంగా అభివృద్ధి చేయబడిన CAR-T సెల్ థెరపీని గుర్తించండి**

1. NexCAR19
2. TECARTUS
3. IND YESCARTA
4. BREYANZI-BH

**67. ఇస్రో యొక్క పిఎస్ఎల్‌వి-సి58 మిషన్‌లో అంతరిక్షంలో విజయవంతంగా ప్రదర్శించబడిన స్వదేశీ గ్రీన్ ప్రొపల్షన్ సిస్టమ్ గురించి ఈ క్రింది ప్రకటనలను పరిగణించండి :**

1. దీనిని డిఆర్‌డిఓ యొక్క టెక్నాలజీ డెవలప్‌మెంట్ ఫండ్ పథకం క్రింద బెల్లాట్రిక్స్ ఏరోస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్ అభివృద్ధి చేసింది.
2. గ్రీన్ ప్రొపల్షన్ సిస్టమ్ అనేది ఒక వినూత్న సాంకేతికత, తక్కువ కక్ష్య స్థలం (లో ఆర్బిట్ స్పేస్)లో ఉపయోగపడే నాన్ టాక్సిక్ మరియు పర్యావరణ అనుకూల ప్రొపల్షన్ సిస్టమ్.




3. గ్రీన్ ప్రొపల్షన్ సిస్టమ్ అధిక థ్రస్ట్ అవసరాలతో అంతరిక్ష యాత్రలకు అనువైనది.

పై ప్రకటనలలో ఏవి సరైనవి?

1. 1 మరియు 2 మాత్రమే
2. 2 మరియు 3 మాత్రమే
3. 1 మరియు 3 మాత్రమే
4. పైవన్నీ

**68. ఇండియన్ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ ఏజెన్సీ లిమిటెడ్ (IREDA) పునరుత్పాదక ఇంధన రంగంలో ఆవిష్కరణలు మరియు పరిశోధనల కోసం ఈ క్రింది వాటిలో దేనితో అవగాహన ఒప్పందం పై సంతకం చేసింది?:**

1. ఐఐటి మద్రాసు
2. ఐఐటి గువహటి
3. ఐఐటి భువనేశ్వర్
4. ఐఐటి బాంబే

**69. ఈ క్రింది ప్రకటనలను పరిగణించండి**

1. గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్ (జిఐఐ) 2023 ప్రకారం గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌లో భారతదేశం తన 40వ స్థానాన్ని నిలుపుకుంది.
2. విప్రో నివేదిక 2022 ప్రకారం, ప్రపంచంలో రెసిడెంట్ పేటెంట్ ఫైలింగ్ కార్యకలాపాల పరంగా భారతదేశం 7వ స్థానంలో ఉంది.
3. నెట్‌వర్క్ రెడీనెస్ ఇండెక్స్ (ఎన్ఆర్ఐ) 2023 నివేదిక ప్రకారం భారతదేశం 2019 నాటి 79వ స్థానం నుండి 2023లో 60వ స్థానానికి చేరి తన ర్యాంకింగ్‌ను మెరుగుపరుచుకుంది.
4. ఇంటర్నేషనల్ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ ఇండెక్స్ 12వ ఎడిషన్ ప్రకారం గ్లోబల్ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ ఇండెక్స్ 2024లో 55 దేశాలలో భారతదేశం 42వ స్థానాన్ని పొందింది.

పై ప్రకటనలలో ఏవి తప్పు?

1. 1,2 మరియు 4
2. 2,3 మరియు 4
3. 2 మరియు 4 మాత్రమే
4. పైవేవీ కావు

**70. కల్పకం వద్ద 500 మెగావాట్ల సామర్థ్యం గల భారతదేశ స్వదేశీ ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ (పిఎఫ్‌బిఆర్) అభివృద్ధి చేసిన సంస్థ ఏది?**

1. బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (బార్క్)
2. సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మైనింగ్ & ఫ్యూయల్ రీసెర్చ్
3. ఇందిరాగాంధీ సెంటర్ ఫర్ అటామిక్ రీసెర్చ్
4. భారతీయ నాభికీయ విద్యుత్ నిగమ్ లిమిటెడ్

1. 1 మరియు 2
2. 2 మరియు 3
3. 1 మరియు 3
4. 2 మాత్రమే

**71. ఈ క్రింది వానిలో లిగో-ఇండియా ప్రాజెక్టులో భాగంగా లిగో ల్యాబొరేటరీకి సహకరిస్తున్న ప్రముఖ సంస్థలను గుర్తించండి :**

1. ఇన్‌స్టిట్యూట్ ఫర్ ప్లాస్మా రీసెర్చ్, (ఐపిఆర్), గాంధీనగర్.
2. కెప్లర్స్ అబ్జర్వేటరీ & రీసెర్చ్ సెంటర్, హర్యానా.
3. ఇంటర్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఆస్ట్రానమీ & ఆస్ట్రోఫిజిక్స్, పూణె
4. రాజా రామన్న సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ ఇండోర్.
5. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పేస్ సైన్స్ & టెక్నాలజీ, తిరువనంతపురం

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి

1. 1,2 మరియు 3
2. 2,3 మరియు 5
3. 1,3 మరియు 4
4. 2,3 మరియు 4

**72. 2029 నాటికి భూమి కక్ష్యకు చేరువలో ఉన్న గాడ్ ఆఫ్ కేయాస్ గ్రహశకలంలోని భౌతిక మార్పులను అధ్యయనం చేసే నాసా యొక్క స్పేస్ క్రాఫ్ట్‌ను గుర్తించండి.**

1. OSIRIS-APEX
2. New Shepard
3. Voskhod
4. Pioneer 13

**73. ఈ క్రింది వారిలో సైన్స్ విభాగంలో పిహెచ్.డి. పొందిన మొదటి భారతీయ మహిళ ఎవరు?**

1. కమలా సోహానీ
2. ఆనందీబాయి జోషి
3. జానకీ అమ్మాళ్
4. మహారాణి చక్రవర్తి

**74. కొలొరెక్టల్ క్యాన్సర్ చికిత్స కోసం పునరుత్పాదక వనరుల నుండి స్మార్ట్, బయోడిగ్రేడబుల్, నేచురల్ పాలిమర్ - ఆధారిత నానోపార్టికల్స్‌ను ఏ పరిశోధకులు అభివృద్ధి చేసారు?**

1. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, మండి.
2. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, బాంబే.
3. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, మద్రాసు
4. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ & రీసర్చ్, తిరుపతి.

**75. సన్ హాలోకి సంబంధించి ఈ క్రింది ప్రకటనలను పరిగణించండి :**

1. సన్ హాలో అనేది వాతావరణంలో తేలియాడే మిలియన్ల షట్కోణ మంచు స్ఫటికాలలో సూర్యకాంతి వక్రీభవనం కారణంగా సంభవించే ఒక ఆప్టికల్ దృగ్విషయం.
2. సన్ హాలో సూర్యుని చుట్టూ సుమారు 22 డిగ్రీల వ్యాసార్థంతో రింగ్ రూపాన్ని తీసుకుంటుంది.
3. సన్ హాలో ప్రత్యేకంగా క్యుములోనింబస్ మేఘాల ద్వారా ఉత్పత్తి చేయబడుతుంది. ఇవి సన్నగా, వేరు చేయబడిన వెంట్రుకల లాంటి మేఘాలు.

పైన ఇచ్చిన ప్రకటనలలో ఏది/ఏవి సరైనవి?

1. 1 మరియు 2 మాత్రమే
2. 2 మాత్రమే
3. 1 మరియు 3 మాత్రమే
4. 2 మరియు 3 మాత్రమే

**76. ఈ క్రింది ప్రకటనలను పరిగణించండి :**

ప్రకటన-1: పగడపు దిబ్బలను తరచుగా రైన్ ఫారెస్ట్ ఆఫ్ ది సి అని పిలుస్తారు.

ప్రకటన-2: పగడపు దిబ్బలు తుఫానుల సమయంలో అలల శక్తిని మరియు తుఫానులను విచ్ఛిన్నం చేస్తాయి, తద్వారా తీరకోతను నివారిస్తుంది.

దిగువ ఇవ్వబడిన కోడ్‌లను ఉపయోగించి సరైన సమాధానాన్ని ఎంచుకోండి.

1. ప్రకటన-1 మరియు ప్రకటన-2 సరైనవి మరియు ప్రకటన-1కి ప్రకటన-2 సరైన వివరణ
2. ప్రకటన-1 మరియు ప్రకటన-2 సరైనవి మరియు ప్రకటన-1కి ప్రకటన-2 సరైన వివరణ కాదు.
3. ప్రకటన-1 సరైనది కాని ప్రకటన-2 తప్పు.
4. ప్రకటన-1 తప్పు కాని ప్రకటన-2 సరైనది.

**77. 30 బై 30 చొరవకు సంబంధించి ఈ క్రింది ప్రకటనలను పరిగణించండి :**

1. 30 బై30 అనేది నికర జీరో లక్ష్యాన్ని సాధించడానికి 2030 నాటికి కనీసం 30% శక్తి అవసరాలను పునరుత్పాదక వనరుల ద్వారా తీర్చాలని నిర్ణయించే కోవటానికి ప్రభుత్వాల కోసం ఒక ప్రపంచ చొరవ.
2. 30 బై 30 చొరవ హై యాంబిషన్ కోయలిషన్ (హెచ్ఏసి) ఫర్ నేచర్ & పీపుల్ ద్వారా ప్రారంభించబడినది.
3. హై అంబిషన్ కోయలిషన్ (హెచ్ఏసి)లో చేరిన బ్రిక్స్ దేశాల్లో భారతదేశం మొదటిది.

పై ప్రకటనలలో ఏది సరైనది?

1. 1 మరుయు 2 మాత్రమే
2. 2 మరియు 3 మాత్రమే
3. 1 మరియు 3 మాత్రమే
4. పైవన్నీ

**జవాబులు :**

| | | | | |
|---|---|---|---|---|
| 61)4 | 62)3 | 63)1 | 64)1 | 65)3 |
| 66)1 | 67)4 | 68)3 | 69)4 | 70)4 |
| 71)3 | 72)1 | 73)1 | 74)1 | 75)1 |
| 76)2 | 77)2 | | | |

# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**మే 6 - మే 12**

- రష్యా అధ్యక్షునిగా వ్లాదిమిర్ పుతిన్ ఐదోసారి అధికార అధ్యక్ష భవనం క్రెమ్లిన్ ప్యాలెస్‌లో ప్రమాణ స్వీకారం చేశారు.
- అమెరికాలో కొత్త కరోనా వేరియంట్ 'ఫ్లర్ట్' వేగంగా వ్యాపిస్తున్నది. ఇది రోగ నిరోధక శక్తికి లొంగకుండా తప్పించుకోగలదని భావిస్తున్నారు.
- మాల్దీవుల విదేశాంగ మంత్రి మూసా జమీర్ భారత దేశ పర్యటన ఖరారైంది. ఆయన ఢిల్లీలో భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌తో సమావేశం కానున్నారు. ఇరు దేశాల మధ్య దౌత్య పరమైన విభేధాలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది.
- అన్ని రకాల కరోనా వైరస్‌ల నుంచి రక్షణ కల్పించే ఆల్ ఇన్ వన్ వ్యాక్సిన్ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు.
- భారత్ 2025 నాటికి జపాన్‌ను అధిగమించి ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని నీతి ఆయోగ్ మాజీ సీఈవో అమితాబ్ కాంత్ అంచనా వేశారు. 2022లో బ్రిటన్‌ను అధిగమించిన భారత్ ప్రస్తుతం అమెరికా, చైనా, జర్మనీ, జపాన్ తర్వాత ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచింది.
- అధునాతన అడిటీవ్ మ్యాను ఫ్యాక్చ రింగ్(ఏఎం) సాంకేతికతతో పీఎస్4 లిక్విడ్ రాకెట్ ఇంజిన్‌ను తయారు చేయటం ద్వారా అంతరిక్ష ప్రయోగాల్లో ఇస్రో మరో ఘనత సాధించింది.
- నేపాల్‌కు చెందిన ప్రముఖ పర్వతారోహకుడు కామి రిటా షెర్పా 29వ సారి ఎవరెస్ట్‌ను అధిరోహించి తన రికార్డ్‌ను తానే తిరగ రాసుకున్నాడు.
- రెండు నెలల కిందట ప్రపంచంలో తొలిసారి పంది కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ చేయించుకొన్న రిచర్డ్ స్లేమాన్ (62) మృతిచెందారు.
- జన్యుపరమైన సమస్యలతో వినికిడి లోపంతో జన్మించిన బ్రిటన్‌కు చెందిన ఎనిమిది నెలల చిన్నారికి జీన్ థెరపీతో వినికిడి శక్తిని పునరుద్ధరించారు.
- ఉద్రిక్తతల నేపథ్యంలో ఇజ్రాయెల్‌కు ఇరాన్ అణు హెచ్చరిక జారీ చేసింది. తమ దేశ ఉనికికి ప్రమాదం వాటిల్లితే తమ అణు విధానాన్ని మార్చుకుంటామని, అణుబాంబు ప్రయోగానికి వెనుకాడమనీ హెచ్చరించింది.
- అంతర్జాతీయంగా చమురు ధరలు పెరగకూడదనే లక్ష్యంతోనే రష్యా చమురును కొనే అవకాశాన్ని భారత్‌కు ఇచ్చామని భారత్‌లోని అమెరికన్ రాయబారి ఎరిక్ గార్సెటి చెప్పారు.
- భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్ మరోసారి అంతరిక్ష యాత్రకు సిద్ధమయ్యారు. బుచ్ విల్మోర్‌తో కలిసి ఆమె అంతరిక్షంలోకి వెళ్లనున్నారు.
- బోయింగ్ స్టార్‌లైనర్ ప్రయోగాన్ని చివరి నిమిషంలో ఆపేశారు. అట్లాస్ వి రాకెట్‌లోని సెకండ్ స్టేజ్‌లో ఉండే ఆక్సిజన్ వాల్వ్ లీకేజీ కావడం దీనికి కారణం. దీనిలో సునితా విలియమ్స్ మూడోసారి అంతరిక్షంలోకి వెళ్లవలసి ఉంది. ఈ ప్రయోగానికి చెందిన కొత్త తేదీని త్వరలో ప్రకటించనున్నారు.
- భారత్‌లో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో జోక్యం చేసుకోవడం ద్వారా ఎన్నికల ప్రక్రియను క్లిష్టతరం చేయాలని అమెరికా ప్రయత్నిస్తున్నదంటూ రష్యా సంచలన వ్యాఖ్యలు చేసింది.
- ద్రవ్యోల్బణం, అధిక పన్నులు, విద్యుత్తు కొరతపై పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్(పీవోకే)లో జమ్ముకశ్మీర్ సంయుక్త ఆవామీ యాక్షన్ కమిటీ చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. పీవోకే మొత్తం హింసతో దద్దరిల్లిపోతున్నది. పీవోకేపై పెత్తనం చేస్తున్న పాకిస్థాన్ ప్రభుత్వంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ పట్ల వివక్షాపూరిత వైఖరికి నిరసిస్తూ తిరుగుబాటు ఉద్యమం చేస్తున్నారు. ఆందోళనకారులు పాకిస్థాన్ నుంచి 'ఆజాదీ(స్వాతంత్ర్యం)' కావాలంటూ నినాదాలు చేస్తున్నారు. కొన్ని చోట్ల పీవోకేను భారత్‌లో కలుపాలని కోరుతూ పోస్టర్లు వెలిశాయి.
- ఆఫ్ఘనిస్థాన్‌లో భారీ వర్షాల కారణంగా వరదలు పోటెత్తాయి. దీంతో 200 మందికి పైగా ప్రజలు మరణించారని ఐక్యరాజ్య సమితి వెల్లడించింది.



- చైనా మూడో విమాన వాహక యుద్ధనౌక ఫ్యూజియాన్‌ను రంగంలోకి దించటం ద్వారా సముద్ర ఆధిపత్యానికి తెరలేపింది.
- భారత యువ అథ్లెట్ పర్వేజ్ ఖాన్ ఫ్లోరిడావేదికగా జరుగుతున్న సౌత్‌ఈస్టన్ కాన్ఫరెన్స్ ఔట్‌డోర్ ట్రాక్ అండ్ ఫీల్డ్ చాంపియన్‌షిప్‌లో స్వర్ణం గెలిచాడు.
- జింబాబ్వే స్టార్ ఆల్‌రౌండర్ సీన్ విలియమ్స్ అంతర్జాతీయ టీ20 క్రికెట్ నుంచీ రిటైరయ్యాడు.
- బంగ్లాదేశ్‌తో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను భారత మహిళల క్రికెట్ జట్టు 5-0 తో గెలిచి క్లీన్‌స్వీప్ చేసింది.
- భారత యువ అథ్లెట్ యర్రాజీ జ్యోతి నెదర్లాండ్స్ వేదికగా జరుగుతున్న హ్యారీ స్కట్లింగ్ గేమ్స్‌లో జరిగిన మహిళల 100 మీటర్ల హర్డిల్స్‌లో పసిడి పతకం సాధించింది.
- ప్రముఖ చైనా స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ వన్‌ప్లస్ భారత్ మార్కెట్లో మరింత విస్తరణకు రిలయన్స్ సారధ్యంతోని జియోమార్ట్ డిజిటల్ సంస్థతో కలిసి పని చేయాలని నిర్ణయించింది.

## జాతీయం

**మే 6 - మే 12**

- భారత్‌లోని సివిల్ సర్వీసులు, ఇండియన్ అడ్మినిస్ట్రేషన్ సర్వీస్ (ఐఏఎస్) వ్యవస్థను సంస్కరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు అన్నారు. ఈ వ్యవస్థలో నీతి, నిజాయితీ తగ్గుతున్నట్టు తాను భావిస్తున్నానన్నారు ఆయన ప్రచురించిన 'జస్ట్ ఏ మెర్సినరీ : నోట్స్ ఫ్రమ్ మై లైఫ్ అండ్ కెరీర్' పుస్తకంలో ఐఏఎస్ వ్యవస్థను ప్రక్షాళన చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.
- లోక్‌సభ ఎన్నికల మూడో దశ పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. 11 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 93 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో దాదాపు 65 ఓటింగ్ శాతం నమోదైందని కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. అస్సాంలో అత్యధికంగా 81.71, ఉత్తరప్రదేశ్‌లో అత్యల్పంగా 57.34 శాతం పోలింగ్ నమోదైంది. బీహార్, గుజరాత్‌లోనూ దాదాపు 58 శాతం, మహారాష్ట్రలో 61 శాతం మంది ఓటర్లు మాత్రమే ఓటేశారు.




- ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్ ధామ్‌లో కేదరనాథునికి ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. భక్తులకు ఈ నెల 10 నుంచి దర్శనానికి అనుమతి ఇస్తారు
- ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. బీజాపూర్ జిల్లా గంగలూరు దండకారణ్యంలో మావోయిస్టులు రహస్యంగా సమావేశమవుతున్నారనే సమాచారంతో భద్రతా బలగాలు దాడి చేశాయి. ఈ క్రమంలో జరిగిన ఎదురుకాల్పుల్లో 12 మంది మావోయిస్టులు హతమయ్యారు.
- మద్యం పాలసీ కేసులో అరెస్టైన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మధ్యంతర బెయిల్‌పై విడుదలయ్యారు.
- కర్ణాటకలోని బాగల్‌కోట్ జిల్లాకు చెందిన అంకిత కొసప్ప టెన్త్ పరీక్షల్లో 625/625 మార్కులు సాధించి రికార్డు సృష్టించింది.
- మట్టి పాత్రల్లో వంట చేయడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (ఎన్ఐఎన్) తెలిపింది.



- భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా మెగాస్టార్ చిరంజీవి పద్మ విభూషణ్ పురస్కారం అందుకున్నారు.
- చార్‌ధామ్ యాత్రలో భాగమైన బద్రీనాథ్, కేదార్‌నాథ్, యమునోత్రి, గంగోత్రి ఆలయాల్లో అక్షయ తృతీయ సందర్భంగా పూజలు చేసి భక్తుల దర్శనానికి అనుమతి ఇచ్చారు. బద్రీనాథ్ ఆలయ దర్శనం కోసం ఆన్‌లైన్‌లో 7.37 లక్షల మంది రిజిస్టర్ చేసుకున్నారు.
- కేరళలోని ఆలయాల్లో దేవతామూర్తులకు సమర్పించే నైవేద్యంతో పాటు భక్తులకు ఇచ్చే ప్రసాదంలో అరలి పుష్పాలను నిషేధించారు. అలప్పుజ జిల్లాలో 24 ఏళ్ల మహిళ ప్రమాదవశాత్తు అరలి (ఒలియాండర్) ఆకులను నమిలి మింగడంతో ఆమె మృతి చెందింది. అరలి పువ్వుల్లో విషపూరితమైన లక్షణాలున్నాయన్న ఆందోళన నేపథ్యంలో వాటిని నిషేధించారు. అరలిని ఎక్కువగా అలంకరణ కోసం సాగు చేస్తున్నారు. అత్యంత విషపూరితమైన ఈ మొక్క ఆకులు, కాండం, పువ్వులు సహా అన్ని భాగాలు తీవ్రమైన విష ప్రభావం కలిగించే శక్తివంతమైన కార్డియాక్ గ్లైకోసైడ్‌ను కలిగి ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు.
- 'కరీనా కపూర్ ఖాన్స్ ప్రెగ్నెన్సీ బైబిల్' అనే పుస్తకం రాసిన బాలీవుడ్ నటి కరీనా కపూర్‌కు మధ్యప్రదేశ్ హైకోర్టు నోటీసులు జారీ చేసింది.

## రాష్ట్రీయం

- పంటలకు సోకే వివిధ రకాల తెగుళ్లు, క్రిమి కీటకాలాను గుర్తించడం, పంట సమస్యలను గుర్తించి చికిత్స చేయడం, ఉత్పాదకతను మెరుగుపరుచుకోవడం, వ్యవసాయ విజ్ఞానాన్ని అందించడంలో రైతులకు ప్లాంటిక్స్ యాప్ తోడ్పడుతోంది. 3 కోట్ల మంది రైతులు ఉపయోగిస్తున్న ఈ యాప్‌లో ఇప్పటి వరకు 60 రకాల పంటలకు సంబంధించిన 10 కోట్ల ఫోటోలను అప్లోడ్ చేశారు. ప్లాంటిక్స్ యాప్ వాటిని విశ్లేషించి, సుమారుగా 700 రకాల తెగుళ్లను, క్రిమికీటకాలు గుర్తించింది రైతులు సులభంగా అర్థం చేసుకోవడానికి వీలుగా వారి వారి స్థానిక భాషలోనే సమాచారం ఇచ్చేవిధంగా ఈ ప్లాంటిక్స్ యాప్‌ను ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు.
- జలావరణాన్ని, జలచరాలను పరిరక్షించేందుకు హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ సెల్యులర్ అండ్ మాలిక్యులర్ బయాలజీ (సీసీఎంబీ) సరికొత్త ఎన్విరాన్‌మెంటల్ డీఎన్ఏ (ఈడీఎన్ఏ) విధానాన్ని రూపొందించింది. దీన్ని తొలిసారి తూర్పు కనుమల్లో వినియోగించి అక్కడి జలవనరుల్లో చొరబడిన నిషేధిత క్యాట్‌ఫిష్ సంతతిని సమర్థంగా గుర్తించింది.

## విద్య, ఉద్యోగ సమాచారం

### ఎస్‌బీఐలో 12వేల ఉద్యోగాలు..

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 12 వేల మంది ఫ్రెషర్లను నియించుకోనున్నట్లు ఎస్‌బీఐ ప్రకటించింది. వీరిలో 85 శాతం మంది ఇంజనీర్ గ్రాడ్యుయేట్లకే అవకాశం కల్పించనున్నారు.

ఈ ఉద్యోగాలలో భాగంగా 3 వేల మంది పీఓలు, 9 వేల మంది అసోసియేట్లకు బ్యాంకింగ్ వ్యవహారాల్లో శిక్షణ ఇచ్చి ఆపై వివిధ వ్యాపార విభాగాల్లో నియమించుకోనున్నారు.

ఈ ఉద్యోగాలకు ఫ్రెషర్లను నియమించుకొని వారికి అవసరమైన శిక్షణ ఇచ్చి, వారి ప్రతిభను ఆధారంగా ఉద్యోగ బాధ్యతలు అప్పగిస్తారు. ఈ ఉద్యోగాకు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలోనే ప్రకటిస్తారు.

### సీబీఎస్సీ 12వ తరగతి పరీక్షల ఫలితాలు

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్సీ) 12వ తరగతి పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. విద్యార్థులు తమ రోల్ నంబర్, పుట్టిన తేదీ, స్కూల్ నంబర్, అడ్మిట్ కార్డు నంబర్‌లను ఎంటర్ చేసి అధికారిక వెబ్‌సైట్ cbse.nic.in, cbse.gov.in, cbseresults.nic.in, results.cbse.nic.in లో ఫలితాలను చెక్ చేసుకోవచ్చు. 12వ తరగతిలో ఈ ఏడాది మొత్తం 87.98 శాతం ఉత్తీర్ణత నమోదైంది. అమ్మాయిలు 91.52 శాతం, బాలురు 85.12 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం విద్యార్థుల్లో 1.16లక్షల మంది విద్యార్థులకు 90 శాతం కంటే ఎక్కువ, 24,068 మంది విద్యార్థులు 95 శాతానికి పైగా స్కోరు సాధించారు.

### స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఎంటీఎస్ ఎగ్జామ్-2024 నోటిఫికేషన్

వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖల్లో మల్టీ-టాస్కింగ్ స్టాఫ్, హవల్దార్ పోస్టుల భర్తీకి సంబంధించి 2024-25 ఎగ్జామ్ క్యాలెండర్ ప్రకారం స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) నోటిఫికేషన్ విడుదల చేసింది. జూన్ 6 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తుంది. జులై-ఆగస్టు నెలలో రాత పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. ఈ నోటిఫికేషన్ ద్వారా మల్టీ-టాస్కింగ్ (నాన్-టెక్నికల్) స్టాఫ్(గ్రూప్-సి నాన్ గెజిటెడ్, నాన్-మినిస్టీరియల్), హవల్దార్ (గ్రూప్-సి నాన్-గెజిటెడ్, నాన్ మినిస్టీరియల్) పోస్టుల భర్తీ చేయనున్నారు. పదో తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఎవరైనా ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు. గతేడాది 1,558 ఖాళీలు భర్తీ చేయగా.. ఈ ఏడాది ఎన్ని పోస్టులు భర్తీ చేస్తారో త్వరలో కమిషన్ వెల్లడిస్తుంది. సెషన్-1, 2 ఆన్‌లైన్ రాత పరీక్షలు, డాక్యుమెంట్ వెరిఫికేషన్ ఆధారంగా ఆయా పోస్టులకు ఎంపిక చేస్తారు.

### 25న తెలంగాణ ఎప్‌సెట్ పరీక్షల రిజల్ట్స్!

తెలంగాణ రాష్ట్రంలో ఇంజనీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన టీఎస్ ఎప్‌సెట్ పరీక్షలు ముగిశాయి. ఇంజినీరింగ్ స్ట్రీమ్ విభాగంలో మొత్తం 2,54,750 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా వారిలో 2,40,617 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. ఎప్‌సెట్ ఫలితాలు ఈ నెల 25న విడుదలయ్యే అవకాశం ఉంది.

### ఈఏపీసెట్ కు 3.6 లక్షల దరఖాస్తులు.....

ఆంధ్రప్రదేశ్‌లో ఈ ఏడాది ఈఏపీసెట్‌కు దరఖాస్తులు భారీగా వచ్చాయి. ఇప్పటి వరకూ దాదాపు 3.60 లక్షలకుపైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. రూ.10 వేల ఆలస్య రుసుంతో మే 12తో దరఖాస్తు గడువు ముగిసింది. మే 16, 17 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మసీ స్ట్రీమ్ ప్రవేశ పరీక్షలు, మే 18 నుంచి 23వ తేదీ వరకు ఇంజినీరింగ్ స్ట్రీమ్ ప్రవేశ పరీక్షలు జరుగనున్నాయి.